ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 22 ఏప్రిల్, 2026 | పేజీలు :08

## రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

2



# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకే పోటీలు

పకడ్బందీగా సంక్షేమ వారోత్సవాలు అమలు

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ఆకట్టుకున్న చిత్రలేఖనం, డిబేట్ ఇతర పోటీలు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారోత్సవాల కింద విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక వెలికితీతకే పోటీలు నిర్వహించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాల కింద తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ పీఎం శ్రీ విద్యాలయంలో విద్యార్థులకు క్విజ్, డిబేట్, చిత్రలేఖనం తదితర పోటీలు మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారని, జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం తరువాయి 2లో



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ చంద్రయ్య

**ప్రజాపక్షం/హాజీపూర్ :** మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావుతో కలిసి మంగళవారం హాజీపూర్ గ్రామ పంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎమ్‌జివై నిధులతో గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి త్వరితగతిన పంపించాలని అధికారులను ఆదేశించారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన పారిశుధ్య పనులను పరిశీలించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే పాఠశాలలో విద్యార్థుల భోజన వసతి, డైనింగ్ హాల్‌ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఒ కిషన్, ఎంపిఒ సుమన్, సర్పంచ్ మాదవరపు శ్రీలత, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.



2

## పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



# మక్క రైతులకు ప్రభుత్వం అండ

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, మక్క రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మంగళవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో మక్కల కొనుగోలు కేంద్రంతో పాటు సింగిల్ విండో సెంటర్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్, స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించిన అనంతరం వ్యవసాయ మార్కెట్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసే కూరగాయల మార్కెట్ స్థలాన్ని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది మరియు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని రైతులెవరు నష్టపోవద్దని సంకల్పంతో కొనుగోలు చేపడుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. వేసంగి పంటను కొనుగోలు చేసి బాయిల్డ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఢిల్లీకి వెళ్లి సంబంధిత కేంద్ర మంత్రికి విన్నవించడం తరువాయి 2లో

# మక్క రైతులకు ప్రభుత్వం అండ

(మొదటిపేజీ తరువాయి)

జరిగిందన్నారు. రైస్ మిల్లులను అప్రమత్తం చేస్తున్నామ న్నారు. మక్కులు వరి పండించిన రైతులెవరు అధైర్య పడవ ద్దని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కటింగ్ పేరుతో నిలువు దోపిడి చేశారని 15 కిలోల నుండి 20 కిలోల వరకు కట్ చేసిన సందర్భాలు ఉన్నాయని అలాం టివి ఏవి లేకుండా నేడు ఐదు పనస్సు గింజ కటింగ్ లేకుం డా కొనుగోలు చేశామని తెలిపారు.

రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి ధాన్యానికి 15% తేమ శాతం, మొక్కలకు 14% మ్యాచర్ వచ్చేలా చూడాలని కోరారు. సంబంధిత జిల్లా కలెక్టర్ వ్యవ సాయ సింగల్ విండో తదితర అధికారులు అందుబాటులో ఉన్నారని రైతులు ఎవరు ధైర్యపడవద్దని రైతులకు వడగళ్ల వానలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని సంచులు కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని అధి కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలె క్టర్ దాసరి వేణు, డీసీఓ శ్రీమాల, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కూర మల్లరెడ్డి, మున్సిపల్ చైర్మన్, నూగిల్ మల్లయ్య, డిఎంఒ ప్రవీణ్, మార్కెట్ డైరె క్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉపస ర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొ న్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాలని అధికారులకు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సూచిం చారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో చేర్చడం, మరణించిన, డూప్లికేట్ ఎంట్రీలను తొలగించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతిపై జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో మంగళ వారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బీఎల్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పరిశీ లించి, తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, యువ ఓటర్లను ప్రోత్సహించాలని సూచించారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి, అర్హులైన ప్రతి ఒక్క రిని ఓటరు జాబితాలో చేర్చేలా కృషి చేయాలని జిల్లాలో 100% ఓటరు నమోదు కావాలని సంబంధిత అధికారు లను బిఎల్ఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో జగి త్యాల ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్లు, సంబంధిత అధి కారులు, బిఎల్వోలు, జిపివోలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యం

### కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రైతుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని పెద్దపెల్లి శాసనస భ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగ ళవారం సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని సుగ్లాం పల్లిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ప్రారంభా నికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యనిర్వాహన అధికారి బుర్ర సంతోష్ శాలువతో ఘనంగా సన్మానించారు. అనం తరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరుగు తుందని ఇటు రైతులకు అటు రైస్ మిల్లర్లకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వహిం చాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ డీఎస్ఓ, శ్రీమల సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్‌లతో పాటు ఇతర కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**ప్రజాపక్షం/మంథని :** రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు భరోసానిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంథని మున్సిపల్ చైర్మన్ ఓద్నాల శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి మంథని ఆధ్వ ర్యంలో మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్, గంగాపురి, శ్రీపాద కాలనీ, అంగులూరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ ఓద్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అలాగే సూరయ్యపల్లి, కాకర్లపల్లి, ఖానాపూర్, ఎక్లాస్ పూర్ కొనుగోలు కేంద్రాలను సర్పంచులు ఆర్ల నాగరాజు, కన వేన కొమురయ్య, సంగెం అరుణగట్టయ్య, బొద్దు రజిత శ్రీనివాస్‌లు ప్రారంభించారు. అనంతరం లక్కెపూర్, తోట గోపయ్యపల్లి, గుమ్మునూర్, గాజులపల్లి, మైదుపల్లి కేంద్రా లను ఆయా గ్రామాల సర్పంచులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓద్నాల శ్రీనివాస్ మాట్లా డుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐటి, పరిశ్రమలు, శాస నసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. మున్సి పల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు యెల్లంకి వంశీధర్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి రమేష్ బాబు, పెంటరీ రాజు, జంబోజు శ్రీమతి సమ్మయ్య, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు ఆకుల రాజ బాపు, లెక్కల కిషన్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, మంథని సత్యానారాయణ, ఆకుల శ్రీనివాస్, గుండా పాపా రావు, సేమంతుల ఓదెలు, మెండె రాజయ్య, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, ఆర్ల నారాయణ, మంథని శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, కనవేన ఓదెలు, ప్రత్యూష, గోవిందుల రమేష్, భీముని వెంకట స్వామి, కెక్కర్ల మారుతి,రేపాక శ్రీనివాస్, గుంటుకు గణేష్, మహేష్, నారమల్ల శంకరయ్య, గుంజ సత్యనారా యణ,పర్వవేన మల్లయ్య, లింగమూర్తి, బిరుదు సమ్మయ్య, పెగడ రాజు, జంజర్ల శ్రావణ్, బూడిద రంజిత్, భాద్రపు శ్రీనివాస్,అప్పాల పర్వతాలు,మంథని సదానందం, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, రైతులు, హమాలీ సంఘం నాయకులు, సంఘ సిబ్బంది,పలువురు ప్రజాప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికితీసేందుకే పోటీలు

(మొదటిపేజీ తరువాయి)

రూపకల్పన చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇప్పటి దాకా చేసిన పనులు వివరిస్తూ.. భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు కార్యక్రమం అమలు చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, గురుకులాల డీసీఓ థెరిస్సా, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సర్పంచ్ సిలివేరి లావణ్య, ప్రిన్సిపాల్ బీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వారోత్సవాలు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా పలు విద్యాలయాల్లో విద్యార్థులకు మంగళవారం పోటీలు నిర్వహించారు. జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాలు, గురుకుల విద్యాలయాలు, ఇతర రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చిత్రలేఖనం, క్విజ్, డిబేట్ ఇతర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి.. అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా విద్యా సంస్థల ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

**ప్రజాపక్షం/కోనరావుపేట/వేములవాడ:** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని విప్ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, బండ నరసయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బోయినిపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**ప్రజాపక్షం/బోయినపల్లి /వేములవాడ:** బోయినపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించి,కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లపై, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘాను కఠిన తరం చేయాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ సమగ్ర భద్రతను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తెలియని కాల్స్, మెసేజ్‌లు, లింకులు, OTPలను ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, వాహనదారులుకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలు,మైనర్ డ్రైవింగ్‌లపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను, వ్యాపారస్తులను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. స్టేషన్ పరిధిలో గంజాయి,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు,సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న కెసిఆర్ కప్ 2026 క్రికెట్ టోర్నమెంట్ ను నాఫ్సబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య లు ప్రారంభించారు. మొదటి రోజు ఆడుతున్న సిరిసిల్ల డాల్ఫిన్స్ ఇల్లంతకుంట సూపర్ కింగ్స్ జట్ల మధ్య తలపడుతున్న ఆటను టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గెలుపోటములు సహజమని ఓడిన వారు నిరుత్సాహ పడకుండా తప్పులను సరిదిద్దుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ముందు ముందుగా మంచిగా ఆడి మంచి ఆటగాడిగా ఎదిగి రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బొల్లి రామ్మోహన్, కార్యదర్శి సబ్బని హరీష్ , కాసర్ల మహేందర్ గుగ్గిళ్ళ అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/చొప్పదండి :** కరీంనగర్ జిల్లా ప్రతిమ ఆసుపత్రిలో తలసేమియా చిన్నారులకు అత్యవసర సమయంలో రక్తం అవసరం కాగా చొప్పదండి మున్సిపాలిటీ చైర్ పర్సన్ వద్లూరి సరిత శ్రీనివాస్‌కు చిన్నారుల తల్లిదండ్రులు సమాచారం అందించారు. వెంటనే స్పందించి తను స్వయంగా ప్రతిమ హాస్పిటల్‌కు వచ్చి రక్తదానం చేసి చిన్నారులను సరైన సమయంలో ఆదుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు వద్లూరి శ్రీనివాస్ రక్తదానం చేసినందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, బ్లడ్ మోటివేటర్ గొల్లపల్లి నరేష్, వద్లూరి అజయ్, వద్లూరి శేఖర్, ప్రతిమ బ్లడ్ సెంటర్ మేనేజర్ వినయ్ కుమార్‌లు అభినందించారు.

## నేడు విద్యుత్తుకు అంతరాయం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ కోత విధిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్తుఅంతరాయానికి అధికారులకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## భగీరథ మహర్షి జయంతిని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/వీణవంక :** సగర భగీరథ మహర్షి జయంతిని విజయవంతం చేయాలని సగర సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర కోరారు. ఈ మేరకు కరీంనగర్‌లో జిల్లా కమిటీ ఆద్వర్యంలో కలెక్టర్ చిత్రామిశ్రాను కలిసి వినతి పత్రం అందజేయడంతో పాటు అన్ని గ్రామాల్లో వాల్ పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న సగర భగీరథ మహర్షి జయంతి సందర్బంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించే కార్యక్రమానికి సగర బంధువులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని కోరారు. మహనీయుని జయంతి సందర్బంగా కుల బంధువులు, సామాజిక సేవా కార్యకర్తలు, బహుజనులకు సత్కారం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ కిరణ్, సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి, జిల్లా, రాష్ట్ర నాయకులు , గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, సగర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేతకాని జాతి ఉనికిని కాపాడాలి

### గెజిట్‌లో తప్పుడు గణాంకాలపై జిల్లా అధ్యక్షులు గొల్లె రాజకుమార్ ఆగ్రహం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 15 లక్షల జనాభా కలిగిన నేతకాని కులస్థులకు ప్రభుత్వ గెజిట్ గణాంకాల వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని నేతకాని సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లె రాజకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తమ సామాజిక వర్గం 15 లక్షల మంది ఉన్నప్పటికీ,ప్రభుత్వ రికార్డుల్లో కేవలం ఒక లక్షా 30 వేల మందిగా చూపడం దారుణమన్నారు.గత ప్రభుత్వాల కాలంలో ఎస్సీ జాబితాలో కాలమ్ నంబర్ 22లో తమ జనాభా వివరాలు స్పష్టంగా ఉండేవని, కానీ ప్రస్తుతం గెజిట్‌లో తమ జాతి ఉనికినే కనుమరుగు చేసేలా గణాంకాలను పొందుపరిచారని ఆయన మండిపడ్డారు. తక్షణమే నేతకాని సామాజిక వర్గంపై సమగ్ర సర్వే నిర్వహించి,వాస్తవ జనాభా ప్రాతిపదికన గుర్తింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జనాభా సంఖ్యను తక్కువగా చూపడం వల్ల తమ జాతి బిడ్డలు విద్యా, ఉద్యోగ మరియు రాజకీయ అవకాశాల్లో తీవ్రంగా వెనుకబడిపోతున్నారని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకుని,నేతకాని జాతిని గెజిట్‌లో సముచితంగా చేర్చి న్యాయం చేయాలని కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించని యెడల,రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు మరియు భారీ ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మంచినీళ్ల బాబునాథ్,దుర్గం జగన్,గోదావరి శ్రీనివాస్, మాదాసు సుధాకర్, దుర్గం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు చివరి దశ నిర్మాణ పనులు నెలాఖరులోగా పూర్తి చేసుకునేలా దృష్టి సారించాలని పెద్దపల్లి జిల్లా హౌసింగ్ పీడీ రాజేశ్వర్ ఆదేశించారు.ప్రాజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం దేవునిపల్లి, అప్పన్నపేట,గోపయ్యపల్లి,కనగర్తి, బ్రాహ్మణపల్లితోపాటు పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడానికి సూచనలు, సలహాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలు సదలించిన దృష్ట్యా లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. చివరి దశలో ఇంటి బయట ప్లాస్టింగ్ పనులు పూర్తి చేసి, బయటి తలుపులు బిగించుకొని, బయటి గోడలకు రంగు వేసి గృహ ప్రవేశాలు చేసుకుని బిల్లు పొందే వెసులుబాటు కల్పించారని వివరించారు. నివాసయోగ్యంగా ఉండేలా ఇండ్ల నిర్మాణ పనులు తక్షణమే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంటి పనులు పూర్తి చేసిన లబ్దిదారులకు వెంటనే చివరి బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణాలు ఆలస్యం అయితే ఇబ్బందులు పడతారని, అలా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత లబ్దిదారులదేనన్నారు. ఇండ్ల నిర్మాణాలు 100 శాతం పూర్తయ్యేలా నిత్యం గృహనిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఈ పరమా చారి, ఏఈ రహమాన్, పంచాయితీ కార్యదర్శులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# నీటీ సరఫరాలో ఇబ్బందులు రావద్దు

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజా పక్షం/వేములవాడ :** వేసవి కాలం నేపథ్యంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల పరిధిలో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఇబ్బందులు రాకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, రుద్రవరం లోని ఇన్ టెక్ వెల్ ను క్షేత్రస్థాయిలో మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్ కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంత్రాల మరమ్మత్తు ఉంటే త్వరితగతిన చేయించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నీటి పారుదల, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో ప్రాజెక్ట్ లలో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ. ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. పరిశీలనలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్య నిర్వాహక ఇంజనీర్లు అన్వర్, సుమలత, పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో టాలెంట్ టెస్ట్ కార్యక్రమం విజయవంతం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** సంక్షేమ వారం కార్యక్రమాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం టాలెంట్ టెస్ట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (KGBVs), మోడల్ స్కూల్స్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా వ్యాసరచన, ప్రసంగం, క్విజ్, నాటికలు, నృత్యం, గానం వంటి విభిన్న సాంస్కృతిక, మేధోపరమైన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ డి. వేణు పరిశీలించి, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి బి.ప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, మైనారిటీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు, జిసిడిఓ అధికారి కవిత, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన బిజెవైఎం నేతలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల సమస్యలతో పాటు ఓడేడ్ గ్రామ సమస్యలపై భారతీయ జనతా యువ మోర్చా (బిజెవైఎం) రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి హరీష్ రావు, ఓడేడు గ్రామ ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల సమస్యలతో పాటు ఓడేడు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామానికి మరిన్ని నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి బండి సంజయ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఓడేడు ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్‌ను బండి సంజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్ర భవనానికి ఎట్టకేలకు మరమ్మతుపనులు ప్రారంభం



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి ఎట్టకేలకు మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి. గత కొంతకాలంగా శిథిలావస్థకు చేరిన ఈ భవనంలో రోగులు, వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన అధికారులు, మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించడంతో ఈ పనులు మొదలయ్యాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి సంబంధించిన స్లాబ్,కిటికీలు, తలుపులు, ఇతర మౌలిక వసతుల పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వర్షాకాలం దృష్ట్యా స్లాబ్ నుండి నీరు కారకుండా ఉండటానికి, అలాగే ఆసుపత్రి ప్రాంగణాన్ని రోగులకు సురక్షితంగా మార్చడానికి ఈ చర్యలు తీసుకుంటున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న మరమ్మత్తు పనులు ప్రారంభం కావడం పట్ల మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందేలా పనులు త్వరగా పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఉన్నత విద్యలో సంస్కరణలు తీసుకురావాలి




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ విధ్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడానికి అవసరమైన విద్యా ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని శాతవాహన లయన్స్ క్లబ్ సీనియర్ బాద్యులు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూధన్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ పాలక మండలిలో ఈసి సభ్యుడిగా నియమించబడిన లయన్ ఉట్కూరి రవీందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించి మాట్లాడారు. నేటి డిజిటల్ కాలపు యువతలో విద్య, వ్యక్తిగత, సాంకేతిక నైపుణ్యాల్లో ప్రతిభ అత్యవసరమైనదని గుర్తు చేశారు. యూనివర్సిటీ విద్యా ప్రణాళికలో కొన్ని మార్పులను తీసుకువచ్చి ఉద్యోగ సాధన దిశగా అడుగులు పడాలని తెలిపారు. సన్మాన గ్రహీత లయన్ వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ, పిజి పాఠ్య ప్రణాళికలో ప్రయోగశాల నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ డి.తిరుపతిరెడ్డి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో కోశాధికారి పి.సురేందర్, జిఎల్‌టి కో ఆర్డినేటర్ ఇ.రమేష్, పిఆర్‌సి ఎం సత్యనారాయణరావు, పూర్వ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మనోహరాచారి, కోట సత్యం, ఎన్.వేణుగోపాల్, కళాశాల సిబ్బంది, విధ్యార్థినిలు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి 11వ వార్డు వెంకట్ రావుపేట అంగన్వాడి కేంద్రంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహార ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత (పర్సనల్ హైజిన్), గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ మాట్లాడుతూ, ప్రీస్కూల్ హాజరు శాతం పెంచాలని, అంగన్వాడి కేంద్రంలో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో పాఠశాల హెచ్‌ఎం, సూపర్వైజర్ షమీం సుల్తానా, అంగన్వాడి టీచర్ పావని, ఆయా నీలిమ పాల్గొన్నారు.

## చైర్మన్ 'అతి'కి బ్రేక్
## కౌన్సిలర్ పోరాటం విజయం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యుల ఎన్నికలకు సంబంధించిన నోటీసుల జారీ వ్యవహారం వివాదాస్పదమైంది. నిబంధనలకు విరుద్ధంగా చైర్మన్ స్వయంగా నోటీసులు జారీ చేయడంతో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విషయంపై బీజేపీ కౌన్సిలర్ ధర్మపురి స్వరూప వేణు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా,విచారణలో కమిషనర్‌కు నోటీసుల జారీపై సమాచారం లేకపోవడం బయటపడింది.కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ యంత్రాంగం అక్రమ నోటీసులను వెనక్కి తీసుకుంది. దీంతో కోఆప్షన్ ఎన్నికలు వాయిదా పడ్డాయి. నిబంధనల పరిరక్షణలో కౌన్సిలర్ పోరాటం ఫలించినట్లు స్థానికంగా చర్చనీయాంశమైంది.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### మీ పిల్లలను సర్కార్ బడుల్లోనే చేర్పించాలి



**ప్రజాపక్షం/రాయికల్ :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అని మీ పిల్లలను సర్కార్ బడుల్లోనే చేర్పించాలని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మంగళవారం అయోధ్య, కుమ్మరిపెల్లి, ఉప్పుమడుగు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విస్తృతంగా అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. గ్రామాలలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన విద్యార్థులను తప్పనిసరిగా బాలికల ఉన్నత పాఠశాల, రాయికల్‌లో చేర్పించాలని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను కోరారు. బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, భద్రతా చర్యలు గురించి ప్రత్యేకంగా వివరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలు మరియు నాణ్యమైన విద్య గురించి వివరించారు. ఇది ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత కోచింగ్, కెరీర్ మార్గదర్శనం, స్కాలర్‌షిప్ అవకాశాలు, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ భద్రత, సౌకర్యాల పరంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ గౌడ్, మండలోజు రవీందర్ ,నాగరాజు ,శ్రీకాంత్ గౌడ్, పద్మజ ,వనిత ,తిరుమల ,అయోధ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు శైలజ ,వనమాల ప్రవళిక, విట్టల్ ,ఉప్పు మడుగు ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు స్వరూప, శిరీష ,రాజేశం ,లావణ్య, కుమ్మరిపెల్లి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి ,హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ధ్రువీకరించింది ఒకరు.. పట్టా మార్చింది మరొకరు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మొగిలిపేట గ్రామానికి చెందిన మంగళారపు గంగారంకు చెందిన వ్యవసాయ భూమిని బతికుండగానే మరణించినట్లు ఓబులాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులు అదే గ్రామ పంచాయతీ కార్యదర్శితో ధృవీకరణ పత్రాలు సృష్టించి అక్రమంగా పట్టా చేసుకున్నారని నాయిని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. సంవత్సరం కిందర మల్లాపూర్ తాసిల్దారుగా పనిచేసిన అధికారి పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన తప్పుడు ధ్రువీకరణ పత్రంతో మొగిలిపేట గ్రామానికి చెందిన మంగళహారపూ గంగారం బతికుండగానే, ఓబులాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మరణించినట్లు ధృవీకరణ పత్రం తీసుకొని తహసీల్దార్ కార్యాలయంలో పట్టా మార్పిడి చేశారని, మండల స్థాయి అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసినప్పటికీ న్యాయం జరగకపోగా విసుగు చెంది తహసిల్దార్ కార్యాలయం ముందర ఆమర నిరాహారదీక్షకు పూనుకున్నారు. సంబంధం ఉన్న వ్యక్తులపై విచారణ చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన తహసీల్దార్ రామచందర్ ఎస్సై అనిల్ సంఘటన స్థలానికి చేరుకొని, అక్రమ పట్టా పై ఆరా తీసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలపడంతో దీక్షను విరమింపచేశారు. ఇక్కడ మల్లాపూర్ మండల నాయన బ్రాహ్మణ సంఘ సభ్యులు బాధ్యత కుటుంబ సభ్యులు ఉన్నారు.

# స్థలాలను అక్రమార్కుల నుండి కాపాడండి



**ప్రజాపక్షం/కోరుట్ల :** భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు 11వ వార్డు కౌన్సిలర్ కస్తూరి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో మున్సిపల్ సమావేశానికి ముందు కోరుట్ల పట్టణంలోని గడి బురుజులు మరియు కోరుట్ల పట్టణ చారిత్మక కట్టడాలను కాపాడుకోవాలని అలాగే పట్టణంలో కూరగాయల మార్కెట్ దగ్గరలోని స్థలంలో అక్రమంగా వేసిన 5000 గజాలకు వి.ఎల్.టి పర్మిషన్ హౌస్ నెంబర్ 1 1 63 ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. దీనిపై పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని కోరుట్ల పట్టణ ప్రజల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని తెలియజేశారు. అనుమతులు లేకుండా భూమిని వి.ఎల్.టి. చేసి దానికి హౌస్ నెంబర్ వేయించి అక్రమార్కులకు అప్పచెప్పడం వెనుక కోరుట్ల మున్సిపల్ కమిషనర్, మున్సిపాలిటీ సిబ్బంది హస్తం ఉందని వెంటనే వారిని సస్పెండ్ చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశంలో అక్రమార్కుల చేతిలో ఉన్న కోరుట్ల గడి బురుజు స్థలాలు గ్రామ కంఠ ఆబాది భూములను కాపాడాలని రెవెన్యూ ఉన్నత అధికారులను,మున్సిపల్ చైర్మన్ ను డిమాండ్ చేయడం జరిగింది.అన్యాక్రాంతమైన భూములపైన విచారణ చేపట్టాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి కౌన్సిలర్లు తిరుమల వాసు, రుద్ర సుజాత, తులసి కృష్ణ,పట్టణ ఉపాధ్యక్షులు మ్యాకల గణేష్, గుద్దేటి రాజేందర్, ఉరుమడ్ల బ్రహ్మం,రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు సోరు పాక రమేష్, యువ మోర్చా అధ్యక్షులు కలల సాయి చంద్, దమ్మ సంతోష్ రాగంశెట్టి సాయి కృష్ణ తైదాల ప్రశాంత్ బల్క ప్రేమ్ సాగర్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులు ఆడిందే ఆట.. పాడిందే పాట

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గ్రామాలలో బాధ్యతయుతంగా పనిచేయాల్సిన పంచాయతీ కార్యదర్శులు రోజురోజుకు వివాదాల్లోకి ఎక్కుతూ వారు ఆడింది ఆట పాడింది పాటగా ఆగడాలు సాగుతున్నాయి. నిన్నటికి నిన్న ఓ పంచాయతీ కార్యదర్శి మండల స్థాయి అధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దురుసుగా ప్రవర్తించి పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కగా, మరో గ్రామంలో మరో పంచాయతీ కార్యదర్శి పక్క గ్రామంలో తల దురుస్తున్నారని కలెక్టర్కు ఫిర్యాదు వెళ్ళగా, మంగళవారం రోజు ఓ పంచాయతీ కార్యదర్శి బతికుండగానే మరణించినట్లు ధ్రువీకరణపత్రం జారీ చేయడంతో వ్యక్తికి చెందిన భూమి అక్రమంగా మరొకరికి పట్టా కావడం వివాదాలకు దారితీసింది. ఇలా ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శులు పరిధిదాటి బాధ్యతలను మరచి ఇష్టారీతిన విధులు నిర్వర్తిస్తూ వివాదాలకు తెర లేపుతున్నారు. ఇంత జరుగుతున్న మండల స్థాయి అధికారులు గాని జిల్లా స్థాయి అధికారులు కానీ చుట్టపు చూపుగా వచ్చి చూతూ మంత్రంగా హెచ్చరించి చేతుల దులుపుకొని మమ అనిపిస్తున్నారు. గ్రామాలలో ఇష్టారాజ్యాంగ నూతనంగా నిర్మించే భవనాలకు పర్మిషన్‌లు ఇస్తూ, మరికొందరు ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తూ షరా మామూలే అనే చందంగా వ్యవహరిస్తుండడంతో వీరి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. మండల స్థాయి అధికారి వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సి ఉండగా వీరికి పెద్దన్న పాత్ర పోషిస్తుండడంతో మాకు ఏమీ కాదులే అనే విధంగా ధైర్యంతో విధులు సాగిస్తున్నారు. ఉదయం 8 గంటలకు వీధుల్లో చేరాల్సి ఉండగా కొన్ని గ్రామాల్లో 10 దాటిన పంచాయతీ కార్యదర్శులు రాకుండా, 12 దాటితే పత్తా లేకుండా పోతున్నారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి మండల పరిషత్ కార్యాలయం పై దృష్టి సాధించాలని బాధితులు బహిరంగాగానే మాట్లాడుకుంటున్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా.చిట్నేని రాఘవేందర్ జన్మదిన వేడుకలు మంగళవారం మెట్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని రాధన్యా బ్లడ్ బ్యాంక్‌లో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పలువురు యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అదేవిధంగా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అలాగే ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ సహకారంతో పలువురు అభాగ్యులకు బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, నాయకులు నల్ల వెంకటేష్, చెట్లపల్లి దేవేందర్ గౌడ్, కాస రాజన్న, రమేశన్న, యువ నాయకులు సోమిడి ప్రశాంత్, మారంపల్లి రోషన్, బొండెల మినాంక్, జంగం మున్నా, పొట్ట ఆదర్శ్, దిలారి లక్ష్మీ నరసింహ, హర్షరాజ్, కల్లెడ జీవన్, బాద రాజు, మణి సాకేత్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా కోలుకోవాలని పూజలు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని పురాతన కాశీబాగ్ హనుమాన్ ఆలయంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు ప్రతి మండలంలోనూ ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గంగం అజయ్, కడారి శ్రీకాంత్, కడారి చంద్రశేఖర్, ఎలుగందుల షామిలి, రాజేశ్వర్, మణిప్రీతం,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో వోదెల రామకృష్ణ నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఒడ్డెర కాలనీ ఎంపీపీ పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలును తనిఖీ చేసి,విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వంటగది పరిశుభ్రతపై సిబ్బందికి సూచనలు ఇచ్చి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.అనంతరం ఎంపీడీవో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన కూన

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** నూతనంగా రాజ్యసభ సభ్యుడిగా నియమితులైన వేం నరేందర్ రెడ్డి ని మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా మహిళల కోసం టాయిలెట్లు, ప్లాట్‌ఫారం, షెడ్లు ఏర్పాటు చేయడం, అలాగే మార్కెట్ కార్యాలయానికి సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కూన సాయితేజతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల తనిఖీ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీవో వోదెల రామకృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామంలో జరుగుతున్న బౌండరీ ట్రెంచ్ పనులను తనిఖీ చేసి, కూలీలతో మాట్లాడారు.పనులను నాణ్యతతో చేయాలని,ఎక్కువ మంది హాజరై వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రారంభం

జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని వరి కొనుగోలు ప్రక్రియను మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నంనూర్ డివిజన్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు వచ్చే రైతుల కొరకు వసతులు, ఎలక్ట్రానిక్ కాంటాలు, తేమ మిషన్, గోనె సంచులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో రైతులు దళారుల కారణంగా పంట కొనుగోలులో చాలా మోసపోయారని ఇప్పుడు ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయడం శుభ పరిణామమని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం తేమ శాతం ఉండాలని సూచించారు. స్థానిక రైతులు తమకు మరొక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కొరగా ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత మార్కెటింగ్ అధికారులతో చర్చించి త్వరలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పథక సంచాలకులు డి.సుభాష్, వ్యవసాయ అధికారి రామకృష్ణ, మార్కెట్ కమిటి ఛైర్మన్ ముని, డివిజన్ కార్పొరేటర్ లు లగిశెట్టి రాజయ్య, రాచమల్ల కమల, టిఎంసి చంద్రయ్య, వరికొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఏరియా లెవెల్ ఫెడరేషన్ ప్రతినిధి సామల మల్లీశ్వరి, మహిళా సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

గందె రాజన్న, హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ మండల అధ్యక్షుడు



**ప్రజాపక్షం / తిర్యాణి :** మండల కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాల ఆవరణలో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని హిందువులంతా ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ పిలుపునిచ్చింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం మండల అధ్యక్షుడు గందె రాజన్న, ఉపాధ్యక్షులు ఈ మేరకు వివరాలు వెల్లడించారు. ఈ మహా సమ్మేళనానికి తెలంగాణ సహ ప్రాంత ప్రచారక్ ప్రధాన వక్తగా హాజరవుతారని తెలిపారు. చింతపల్లి చౌరస్తా నుండి కొమరం భీమ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ, అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారా శంకర్ గౌడ్, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు రంగు అరుణ్ కుమార్ గౌడ్, ఆర్ఎస్ఎస్ సభ్యులు పులి వెంకటేష్, గందె ప్రసాద్, అంకతి శ్రీనివాస్, తుంగల తిరుపతి, సత్యమేవ జయతే ఫౌండేషన్ జిల్లా ఇంచార్జ్ ములమటం శివప్రసాద్, వనవాసి అధ్యక్షురాలు ఆత్రం సుజాత పాల్గొన్నారు.

# సమ్మర్ కోచింగ్ క్యాంప్‌కు పిఇటిల దరఖాస్తుల ఆహ్వానం

డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) సిహెచ్ అశోక్

**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి సింగరేణి ఏరియాలో నిర్వహించనున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిప్యూటీ జనరల్ మేనేజర్ సిహెచ్ అశోక్ తెలిపారు. డబ్ల్యుపిఎస్, జిఎ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరానికి సంబంధించి మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. రామకృష్ణాపూర్, సోమగూడెం, బెల్లంపల్లి, మందమర్రి ప్రాంతాలకు చెందిన జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు ఈ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల పిఇటిలు తమ దరఖాస్తులను ఈ నెల 25వ తేదీ లోపు మందమర్రి పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో సమర్పించాలని సూచించారు. క్రీడల్లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఇతర వివరాలకు 9642226522 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# ప్రజా ఆరోగ్యానికే ప్రథమ ప్రాధాన్యం

మున్సిపల్ వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత



**ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ :** మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన పనులను వేగవంతం చేసినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత తెలిపారు. రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలోని 10, 21, 22వ వార్డుల్లో మంగళవారం పారిశుధ్య పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. డ్రైనేజీ సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా కాలువల్లో పూడికతీత పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్, స్వర్ణలత, సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, నాయకులు మండల్ శ్రీనివాస్, భాస్కర్, శ్రీధర్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో దోస్త్ సహాయక కేంద్రం ఏర్పాటు

ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీలో ప్రవేశాలు పొందేందుకు వీలుగా కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి దోస్త్ సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి తెలిపారు. డిగ్రీ ప్రవేశాల ప్రక్రియలో విద్యార్థులకు ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఈ కేంద్రం కృషి చేస్తుందని మంగళవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్మిషన్ల విషయంలో సందేహాలు ఉన్న విద్యార్థులు కళాశాలలోని సహాయక కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించిన వివరాల కోసం 7013607011, 9440194179 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సర్పంచ్ జాడి వెంకటేష్



**ప్రజాపక్షం / హాజీపూర్ :** హాజీపూర్ మండలంలోని పెద్దంపేట్, గొల్లపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం సర్పంచ్ జాడి వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు తూకం, నిల్వ, రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐకెపి సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం తరలింపులో ఆలస్యం జరగకుండా లారీలను సమయానికి అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.ఉప సర్పంచ్ గాడిపెల్లి కవిత రవీందర్, సంఘం అధ్యక్షురాల్లు పొట్టాల కవిత, ముత్యాల మౌనిక, వివోఏ చంద్రశేఖర్, రైతు లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## తాటిగూడ గ్రామపంచాయతీలో సాధారణ సమావేశం

సర్పంచ్ మడావి వెంకటేష్

**ప్రజాపక్షం / కాసిపేట :** కాసిపేట మండలంలోని తాటిగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ మడావి వెంకటేష్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రస్తుత సమస్యలు, భవిష్యత్తు ప్రణాళికలపై కీలక చర్చలు జరిపారు. గ్రామస్తులకు నిరంతరం సురక్షితమైన తాగునీరు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. స్థానిక ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఉప సర్పంచ్ తమ్మినేడి విజయలక్ష్మి, వార్డు సభ్యులు మడావి దేవు, గుండవేని రాజశేఖర్, సదానందం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో ఐటిడిఏ పిఒ తనిఖీ



**ప్రజాపక్షం/ఉట్నూర్:** ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఐటీడీఏ పీఓ యువరాజ్ మార్మాట్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించి, మెనూ ప్రకారం అందుతున్న భోజనం, వసతులపై ఆరా తీశారు. అనంతరం పీఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక ఆహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. వసతి గృహాల్లో పారిశుధ్యం పాటించాలని, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన చిత్రలేఖనం, వ్యాసరచనలను తిలకించి వారి ప్రతిభను అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిజె సౌండ్‌తో ఇబ్బందికి గురిచేసిన వారిపై కేసు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మహ్మద్‌నగర్ మండలంలోని తుంకిపల్లి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి సమయంలో డీజే సౌండ్‌తో గ్రామస్థులను ఇబ్బందులకు గురిచేసిన డీజే నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. రెండు వేరు వేరు వివాహ భరాత్ కార్యక్రమాలలో భాగంగా మితిమీరిన సౌండ్‌తో రజలను ఇబ్బందులకు గురిచేసిన డీజే సౌండ్ నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

## అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో గల శివపంచాయతన అభయాంజనేయ స్వామి క్షేత్రం 4వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని కన్నుల పండువగా జరిపించారు. అనంతరం పరివార దేవతల పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవం ఆలయ ధర్మకర్త మెంగారం నాగలక్ష్మీ శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో గ్రామస్థుల సహకారంతో జరిగాయి. ఈ కార్యక్రమాన్ని గ్రామ పురోహితులు మధుకర్‌రావు పంతులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ మనోజ్ కుమార్, అచ్చంపేట సర్పంచు లక్ష్మయ్య, నాయకులు ప రజాపండరి, మంద బలరాం, వెంకట్‌రాంరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం



**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండలంలోని ఎడిసిసి బ్యాంకులో ఇంచార్జ్ మేనేజర్‌గా పనిచేసిన రాజేష్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజేష్ సేవలపై పలువురు ప్రశంసలు కురిపించారు. జన్నారంలో పనిచేసిన కాలంలో రాజేష్ ఖాతాదారులకు, రైతులకు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. బ్యాంకు అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుతారి వినయ్, సదు పాశ మున్ను, సందీప్, శ్రీనివాస్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## వరద కాలువ మరమ్మతు పనుల పరిశీలన



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వరద కాలువ మరమ్మతు పనులను అధికారులు పరిశీలించారు. మోర్తాడ్ మండలంలోని గాండ్లపేట్ వద్ద ఇందిరమ్మ వరద కాలువ కి.మీ. 16.30 యొక్క గండి మరమ్మత్తు, పనుల పురోగతిని అధికారులు పరిశీలించారు. మే నెల చివరి వరకు గండి మరమ్మతు పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ జగిత్యాల ముఖ్య ఇంజనీర్ సుమతీ దేవి, జగదీష్ ఎస్ఈ గణేష్ డీఈఈ కొండ వంశీ ఎఈఈ పవన్ ఎఈఈ కాంట్రాక్టర్ చందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు వేడుకలు



**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండలంలోని బతికేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఘనంగా ఫేర్వెల్ డే నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేల్ముల రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు నైతిక విలువలను బోధిస్తున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధ్యాయురాలు జరీనా బేగం తన స్వంత ఖర్చులతో జ్యామెట్రీ బాక్సులను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం /పెగడపల్లి :** తీవ్ర భానుడి భగభగలతో అల్లాడిపోతున్న ఉపాధి హామీ కూలీలకు రాజరాంపల్లి గ్రామ పంచాయతీ అండగా నిలిచింది. మంగళవారం గ్రామంలో ప ని చేస్తున్న కూలీలకు సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలు వడదెబ్బకు గురికాకుం డా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎగుర్ల మహేంధర్, పంచాయతీ కార్యదర్శి శీలం నరేంధర్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనువాస్ పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** తెలంగాణ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ (టిజిజిడిఎ) మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షునిగా బెల్లంపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవి, ప్రధాన కార్యదర్శిగా మంచిర్యాల ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ తాటిపెల్లి శ్రీధర్, కోశాధికారిగా మంచిర్యాల డిఎంహెచ్ఓ డాక్టర్ ఐ.సుధాకర్‌నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా నూతన కమిటి ఎన్నికలను మంగళవారం ఎన్నుకోగా మిగితా కార్యవర్గంలో జనరల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ టి.శ్రీలత, డాక్టర్ బి.శ్రీధర్, డాక్టర్ డి.సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ పి.రాజేష్, డాక్టర్ ఎం.కోటేశ్వర్, డాక్టర్ జి.సుధాకర్, జాయింట్ సెక్రటరీలుగా డాక్టర్ శ్రీమన్నారాయణ, డాక్టర్ జి.అలివేణి, డాక్టర్ కె.సునీల్‌రావు, యూనిట్ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ పి.కరుణాకర్, డాక్టర్ అవినాష్ రాథోడ్, డాక్టర్ ఎ.పవన్‌కుమార్, డాక్టర్ టి.అభినవ్, డాక్టర్ ఎం.వనిత, డాక్టర్ ఆకుల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

## ఎడపల్లిలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహణ



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి ఖండ పరిధిలోని ఎడపల్లి ఉపఖండంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి, అంబం, ఏఆర్పీ, దుబ్బాతండా, బ్రహ్మణపల్లి, జమ్లం, జైతాపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు గ్రామంలోని శివాజీ విగ్రహం వద్ద నుంచి ర్యాలీ నిర్వహించి సభావేదికకు చేరుకున్నారు. అనంతరం గోపూజ నిర్వహించడం జరిగింది. సమ్మేళనంలో భాగంగా బాలికలు ప్రదర్శించిన పేరిణి, కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ వెంకట శివ కుమార్, మహిళా వక్త శిల్పా దీదీ, మల్లారం పిట్ల కృష్ణ మహారాజ్, చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్, వక్త కమలేష్ మహారాజ్ పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ.. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దేశ వ్యాప్తంగా హిందూ సమాజాన్ని ఐక్యం చేసే లక్ష్యంతో ఇటువంటి సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందుత్వం అంటే అందరి సుఖసంతోషాలను కోరుకునే భావన అని పేర్కొన్నారు. సమాజంలో సంస్కారాలు ధైర్యం, సాహసం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా కుటుంబాల్లో పిల్లలకు మంచి విలువలు, నీతి పరిరక్షణ, చెట్ల పెంపకం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీనివాస్ తోపాటు స్థానిక సర్పంచ్ కందగట్ల రాంచందర్, వివిధ గ్రామాల పెద్దలు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మహిళా సాధికారతే కాంగ్రెస్ లక్ష్యం

### జైతాపూర్‌లో రూ. 10లక్షలతో మహిళా భవన నిర్మాణానికి శ్రీకారం



**ప్రజాపక్షం/ఎడపల్లి:** మహిళల అభ్యున్నతి, సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుందని జైతాపూర్ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నాగుల రాజు గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం గ్రామంలో రూ. పది లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న మహిళా భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజు గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మహిళా భవనాల కోసం రూ. పది లక్షల చొప్పున నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని, దీని వల్ల డ్వాక్రా మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కోట్లాది రూపాయాల వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా ఈ భవన నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ లభించిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు ఈ భవనాలు వేదికలుగా మారుతాయని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని నాగుల రాజు గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భార్గవ్, ఆత్మ ఛైర్మన్ వాకలపూడి కృష్ణ, గ్రామ సంఘం అధ్యక్షురాలు పి.పద్మ, కె. శ్రీలక్ష్మి, వార్డు సభ్యులు జి.మంజుల, సిహెచ్, భూలక్ష్మి, ఎన్ స్రవంతి, ఎండి అల్తాఫ్, సతీష్ కుమార్, సాయి కుమార్, సీసీ భాస్కర్, వీవోఏ శ్రీదేవి, శిరీష, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** చలి వేంద్రం ద్వారా ప్రజలకు, ప్రయాణీకుల దాహార్తి తీరుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జైతాపూర్ గ్రామ సర్పంచ్ నాగుల రాజు గౌడ్ అన్నారు. మంగళవారం ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలో పెరుగుతున్న ఎండల దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సర్పంచ్ నాగుల రాజు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ప్రజలకు, ప్రయాణీకులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భార్గవ్, గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు ఆత్మ ఛైర్మన్ కృష్ణారావు, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అఖిలేష్ గౌడ్, జైతాపూర్ గ్రామ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండలంలోని నూతన గ్రామపంచాయతీగా ఏర్పడ్డ పల్లె గ్రామంలో మంగళవారం లచ్చన్న కుంటలోని ఉపాధి హామీ పనులను సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. కూలీలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి కూలీకి పని కల్పించి ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుంకపక రవి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంసన్, కొంపల్లి సుధాకర్, మేట్ నితిన్‌రాజ్ పాల్గొన్నారు.

## పంట పొలాలు, డ్రైనేజీల పరిశీలన

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని తొర్తి గ్రామానికి చెందిన రైతులు గ్రామానికి చెందిన డ్రైనేజీ నీరు తమ పంట పొలాలకు వచ్చి పంటలు నష్టం జరుగుతుందని ప్రజావాణిలో దరఖాస్తు చేయగా సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ సందర్శించారు. రైతుల పంట పొలాలను, డ్రైనేజీ పనులను పరిశీలించారు. తహసీల్దార్, ఎంపీడీఓ, డిప్యూటీ ఈఈ, ఎంపీఓ, ఏఈ, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 200 ట్రాక్టర్ల ఇసుక పట్టివేత

### 23న వేలం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** దోంచంద గ్రామశివారులో అక్రమంగా నిల్వ చేసిన 200 ట్రాక్టర్ల ట్రిప్పుల ఇసుక డంపును గుర్తించి సీజ్ చేసినట్లు తహసీల్దార్ మల్లయ్య మంగళవారం తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామశివారులో గోదావరి వద్ద 23న గురువారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలయం వేయబడుతుందన్నారు. కావున ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాల్సిందిగా, పాల్గొనదలచిన వారు రూ. 20 వేలు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలన్నారు.

## కళ్యాణోత్సవంలో పాల్గొన్న మానాల



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి:** మండలంలోని రాజరాజేశ్వనరగ్ గ్రామంలో శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి కళ్యాణోత్సవంలో భాగంగా మంగళవారం రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. రవి, ఉప్లూర్ సర్పంచ్ శైలేందర్, ఆర్ఆర్‌నగర్ ఉపసర్పంచ్ ప్రసాద్, భాస్కర్, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

## రేనే హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండలంలోని రాంబద్రునిపల్లి గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ రేనే హాస్పిటల్ వారి సహకారంతో గ్రామ సర్పంచ్ కాశవేణి కుమార్ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరంలో గ్రామస్థులకు నిపుణులైన వైద్యులు బిపి (BP), షుగర్ మరియు ఈసీజీ (ECG) పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని, చిన్నపాటి ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడే వైద్యులను సంప్రదించాలని కోరారు.ప్రజల చెంతకే మెరుగైన వైద్య సేవలను అందించేందుకు రేనే హాస్పిటల్ సహకారం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామస్తులు సర్పంచ్‌కు మరియు హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలి

## ఏఎంసీ చైర్మన్ రాములు గౌడ్



**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండలంలోని దేవికొండ, నంచర్ల, రాములపల్లి (రాంనగర్) గ్రామాలలో నంచర్ల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, స్థానిక సర్పంచులతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.రైతుల సౌకర్యార్థం కేంద్రాలలో త్రాగునీరు, ఎండ తీవ్రత దృష్ట్యా రైతులు సేద తీరడానికి చదవ పందిళ్లు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నామ సురేందర్ రావు,అమరిశెట్టి లక్ష్మి నారాయణ, కుంటాల వనజ శ్రీనివాస్, పిఏసిఎస్ సీఈవో రౌతు మధుకర్, ఉప సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజి నాయక్, కిషన్, నాయకులు కదారి తిరుపతి, తోట మల్లేశం, లైసెట్ శంకరయ్య, గాజుల నగేష్, బుర్ర తిరుపతి, నేరటి రాజ్ కుమార్, ప్రవీణ్,మోతే మల్లారెడ్డి, చెట్ల రాజు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు,పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశంలో కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం రామకృష్ణపూర్(ఇప్పలపల్లి) గ్రామానికి చెందిన చొప్పరి నర్సయ్యమల్లీశ్వరి నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమం మంగళవారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.వారి వెంట ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి,సర్పంచ్ తాని ప్రభాకర్,ఇండ్ల కృష్ణవేణిసదయ్య,పన్నాల సురేష్,తాని ప్రవీణ్, నస్పూర్ సదయ్య, ఇరుగురాల రాజయ్య, రావుల రాజయ్య, కుడికాల చెంద్రశేఖర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు,పాల్గొన్నారు.

# సాగు పంటలను పరిశీలించిన ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి



**ప్రజాపక్షం/రాయికల్ :** జగిత్యాల జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి కె. లత మంగళవారం రాయికల్ మండలంలోని ఆలూరు, వీరాపూర్, ధర్మాజీపేట, ఒడ్డెలింగాపూర్ గ్రామాల్లోని పలు ఉద్యాన పంటల సాగు, మల్బరీ సాగు మరియు మష్రూమ్ పంట సాగును పరిశీలించారు.ఈ సందర్బంగా ఆలూరు గ్రామంలోని ఎలిపెద్ది రాజు పండిస్తున్న పుచ్చ, బీర, టమాట పంటలను పరిశీలించి తగు సూచనలు చేశారు.టమాట పంటలో ఎండు తెగులును నివారించడానికి భూమిలో ఉపయోగకరమైన సూక్ష్మ జీవుల సంఖ్యను ట్రైకోడర్మా విరిడి వంటి జీవన ఎరువుల వాడకంతో పెంచుకోవచ్చని సూచించారు. కోతుల బెడద నుండి కూరగాయలను కాపాడటానికి స్వంత ఖర్చుతో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్న రైతును అభినందించారు.అలాగే వచ్చే నెలలో కోతకు రానున్న ఆయిల్ పామ్ తోటలను పరిశీలించి, మొక్కలకు సక్రమంగా డ్రిప్ ద్వారా నీటిని అందించినట్లయితే గెలల బరువు పెరుగుతుందని సూచించారు. వీరాపూర్ గ్రామంలోని ప్లాస్టిక్ మల్చింగ్ పద్ధతి తో సాగు చేస్తున్న లిల్లి పూల సాగును పరిశీలించి సస్యరక్షణ చర్యలు వివరించారు. ధర్మాజిపేట, ఒడ్డెలింగాపూర్ గ్రామాల్లోని పట్టు పరిశ్రమ షెడ్డు నిర్మాణాలను పరిశీలించడం జరిగింది. మల్బరీ సాగు వల్ల కేవలం నెల రోజుల్లో ఆదాయం పొందవచ్చని, ఉద్యాన శాఖ ద్వారా షెడ్డు నిర్మాణానికి రైతుకు రూ. 2,25,000/ సబ్సిడీ అందజేయబడునని తెలిపారు.రాయికల్ గ్రామంలోని పుట్టగొడుగుల పెంపక కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. 45 రోజుల్లో అదాయాన్ని పొందే పట్టు పురుగుల పెంపకం రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ సంవత్సరం ఉద్యాన శాఖ ద్వారా ప్లాస్టిక్ మల్చింగ్, కూరగాయల పందిరి, డ్రిప్ సదుపాయం వంటి వివిధ పథకాలకు రాయితీ అందజేయబడునని, ఆసక్తి గల రైతులు సంబంధిత ఉద్యాన అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి కె. లత, జగిత్యాల్ నియోజకవర్గ ఉద్యాన అధికారి కె. స్వాతి, ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్,ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బంది రాజేష్, కుమార్ డ్రిప్ కంపెనీ సిబ్బంది సురేష్, తిరుపతి మరియు రైతులు పాల్గొన్నారు.

# వరిధాన్య సేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ లత

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** వరిదాన్య సేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ లత పేర్కొన్నారు.మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు.యాసంగి సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, దిగుమతుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని, లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు.మిల్లుల వద్ద ధాన్యం లారీలు నిల్వలు పేరుకుపోకుండా ఉండాలంటే సరిపడా సంఖ్యలో హమాలీలను ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. రబీ 202425 , ఖరీఫ్ 202526 ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వరిధాన్యం చేరే వరకు పౌర సరఫరా నాయబ్ తహాశీల్దారులు మరియు సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు, జీపివో లు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, రైస్ మిల్లర్లు మరియు ట్రాన్స్ పోర్టర్ట్ లు సమన్వయం చేసుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా మరియు వేగవంతం గా అయ్యేలా అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్, నాయబ్ తహశీల్దారులు, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు మరియు జిల్లాలోని రైస్ మిల్లర్లు,తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికలు ఏకగ్రీవం

**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మంగళవారం రోజున కోరుట్ల పట్టణ మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికలు నిర్వహించారు. ఆ ఎన్నికల్లో 4 గురు 1.గుండోజి శ్రీనివాస్, 2.సంగ మాలతి, 3.బొద్దూరి సతీష్ కుమార్, 4.అస్మా షాయిస్తా, కోఆప్షన్ మెంబర్లను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల్లో సహకరించిన వార్డు మెంబర్లకు ధన్యవాదాలు తెలిపారు. కోరుట్ల పురపాలక సంఘం సర్వసభ్య సమావేశంలో కోరుట్ల పట్టణ అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నజ్జు మాట్లాడుతూ. కోరుట్ల పట్టణ అభివృద్ధి ప్రదాత జువ్వాడి రత్నాకర్ రావు వారి ఆలోచనలకు అనుగుణంగా కోరుట్ల పట్టణ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు.నా రాజకీయ గురువు పెద్దలు మా జువ్వాడి రత్నాకర్ రావు అడుగుజాడలలో ఓనమాలు నేర్చుకొని కాంగ్రెస్ జెండా నీ నమ్ముకొని ప్రతి ఎన్నికలలో పాల్గొని విజయానికి కృషి చేస్తూ ఉన్నాను మరియు మా అన్నయ్యలు జువ్వాడి నర్సింగన్న, కృష్ణ అన్న, శేఖరన్న ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ సహకారం తో మా కుటుంబానికి పట్టణ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ గా నియమించినందుకు నేను పడ్డ కష్టానికి ప్రతిఫలం భావించి వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.నా తోటి కాంగ్రెస్ నాయకులు పట్టణ సహాయ కార్యదర్శులు ఎంబెరీ సత్యనారాయణ,రంజిత్ కుమార్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వాసం అజయ్ పాల్గొన్నారు.



# గ్రామంలో కోతుల బెడదకు చెక్

**ప్రజాపక్షం /కొడిమ్యాల :** మండలంలోని నాచుపల్లి గ్రామంలో కోతుల బెడద కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి మంగళవారం కోతుల పట్టివేత కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇందుకోసం ప్రత్యేక కోతుల పట్టివేత బృందాన్ని గ్రామానికి రప్పించి, మొదటిరోజే గ్రామపంచాయతీ ఆవరణలో సంచరిస్తున్న సుమారు 100 కోతులను బంధించారు. పట్టుబడ్డ కోతులను ఎలాంటి హాని కలగకుండా అటవీప్రాంతంలో విడిచిపెట్టనున్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇరికి మమత,తదితరులు పాల్గొన్నారు.



# “ఏది చెప్తే అది రాస్తారా” వ్యాఖ్యలపై విలేకరుల ఆగ్రహం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఇటీవల జరిగిన మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్ష ఎన్నికల సందర్భంలో చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావిస్తూ, “ఏది చెప్తే అది రాస్తారా?” అంటూ మండలం లోని ఓ గ్రామ ఉప సర్పంచ్ పత్రికా విలేకరులను ఉద్దేశించి చేసిన సోషల్ మీడియా లో చేసిన పోస్టుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ, సమాజానికి నిజాలు తెలియజేయడం తమ బాధ్యత అని,ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా వాస్తవాలను ప్రజలకు చేరవేస్తామని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషించటంతో నాల్గవ స్థంభమని,మీడియా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదని పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలు జర్నలిస్టుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. సంబంధిత ఉపసర్పంచ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ పంపిణీ



**ప్రజాపక్షం /కొడిమ్యాల :** మండలంలోని సూరంపేట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు మంగళవారం స్థానిక సర్పంచ్ అక్కేనపెల్లి గంగవ్వ మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో తీవ్ర ఎండల కారణంగా కార్మికులు డీహైడ్రేషన్‌కు గురికాకుండా, వారి ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, పని చేసే సమయంలో తీసుకోవాల్సిన తగు జాగ్రతలను సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుమల్, వార్డు సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# సంబరాలతో ఆవిస్కార్ వేడుకలు

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ ఆవిష్కర్ 2026 వార్షికోత్సవ వేడుకలు స్థానిక ఏబీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిద్ధార్థ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ఫౌండర్ శ్రీమతి మంజుల రమాదేవి, పాఠశాల డైరెక్టర్లు బియ్యల హరి చరణ్ రావు , జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షుడు బోయినపల్లి శ్రీధర్ రావు ,గ్యాన్ డైరెక్టర్స్ మౌనిక హరిచరణ్ , జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని తో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూమన జీవితంలో విజయాన్ని సాధించాలంటే అత్యంత ముఖ్యమైన లక్షణం ఆత్మవిశ్వాసం. మన మీద మనకు నమ్మకం ఉంటే ఏ పని అయినా సాధించగలమన్నారు.యువత వివిధ బాధ్యతాయుతమైన పనులు చేపట్టి అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు . ప్రతి విద్యార్థి తాను అనుకున్న ఆశయాలు సాధించి ఆదర్శంగా ఉండాలని సెల్ఫోన్లకు , ఇతర వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని అని అన్నారు . విద్యార్థులకు క్రీడ, సాంస్కృతిక కార్యక్రమాలు, చాలా అవసరమని ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు రకాల నృత్యాలు నాటికలు ప్రేక్షకులను అల్లరించాయి. సీత రాముల కళ్యాణం నృత్యం ప్రత్యేకంగా ఆకట్టుకున్నది .ఇతిహాసాల గురించి తెలిపే కాళీమాత, నరసింహ అవతారం నాటిక , మహా భారత్ , గణేష్ వందనం , దేశ భక్తిని కలిగించే విధంగా ఆపరేషన్ సింధూర్ ఆర్మీ సాంగ్, పల్లె వాతావరణన్ని తెలిపే పాట,తెలంగాణ పండుగల ప్రాముఖ్యత , క్రికెట్ థీమ్, హారర్, say no to drugs , ప్రకృతి గొప్పతనన్ని తెలిపే విధంగా చేసిన నృత్యాలు చూపరులను ఆలోచింప చేశాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, జే . హరి చరణ్ రావు, మంజుల రమాదేవి,మౌనిక రావు, రజిత ,అజిత , సుమన్ రావు ,ఉపాద్యాయ బృందం ,తల్లి తండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయ శక్తిగా కవితక్క పార్టీ..

**ప్రజాపక్షం /నడికూడ :** ఉమ్మడి పరకాల నియోజకవర్గంలో నడికూడ మండలి కూడలిలో ఈ నెల 25న కల్వకుంట్ల కవితక్క కొత్త రాజకీయ శక్తిగా పార్టీని పెట్టే సందర్భంగా అమరుల ఆశయ సాధన కోసం సర్వోదయ తెలంగాణ వికాసం కోసం కొత్త రాజకీయ శక్తిగా కవితక్క పార్టీని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా తెలంగాణ జాగృతి నాయకులు దండు సుధాకర్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా దండు సుధాకర్ మాట్లాడుతూ కవితక్క ఏర్పాటు చేసే పార్టీ పేద బడుగు బలహీన వర్గ ప్రజల ఎస్సీ,ఎస్టి,బీసీ మైనారిటీల ప్రజల బాగు కోసం ఉంటుందని అమరుల త్యాగం వల్ల ఏర్పడిన రాష్ట్రంలో వారి ఆశయాలను నెరవేర్చడానికి మహిళలకి,యువతి యువకులకు ప్రత్యేయక రాజకీయ అవకాశాలు కల్పించడంలో ముందు ఉంటుందని తెలియ చేశారు.ఈ నెల 25న సభ వేదిక మేడ్చల్ జిల్లా మునీరాబాద్,ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్ 6 అద్వయ కన్వెన్షన్ లో కొత్త రాజకీయ శక్తిగా ఏర్పాటు చేస్తున్న ఈ సభకి ఉమ్మడి పరకాల నుండి వేలాదిగా ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చెయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, చుక్క ప్రభాస్, మంతేపూర్ మధుకర్, చందు, సింహాద్రి, సుదయ్య, కొమురయ్య, పవన్, కవితక్క అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత మహోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని లోక్యతండ గ్రామంలో సోమవారం సాయంత్రం దుర్గామాత మహోత్సవ వేడుకలను గ్రామస్తులు ఘనంగా భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి మొక్కులు సమర్పించుకోవడం జరిగింది.ఈసంధర్భంగా గ్రామసర్పంచ్ మురావత్ సాంబయ్య,మాజీసర్పంచ్ మురావత్ అనురాధ లింగం మాట్లాడుతూ గ్రామంలో చిన్నా పెద్ద అందరు సుఖశాంతులతో తులతూగుతూ పాడి పంటలతో కలకాలం జీవించాలని అలాగే లోక్య తండ గ్రామంలో అభివృద్ధి పనులు శరవేంగా జరుగాలని కోరుకోవడం జరిగింది కార్యక్రమంలో సర్పంచ్ మురావత్ సాంబయ్య,మాజీసర్పంచ్ అనురాధ లింగం,మాజీఉపసర్పంచ్ మురావత్ లలిత రమేష్,గ్రామస్తులు లకావత్ రవి,మురావత్ రాజు,శ్రీను,సుమన్,కొమురెల్లి,రాజు పూజారులు తదితరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ డిపిఆర్ఓ ప్రేమలతకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి(డిపిఆర్ఓ)గా అదనపు బాధ్యతలు చేపట్టిన భావండ్లపల్లి ప్రేమలతను మంగళవారం పలువురు బహుజన సంఘాల నాయకులు వరంగల్ డిపిఆర్ఓ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి, పులబోకే అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ మిషన్ ఐడియాలజీ హన్మకొండ జిల్లా కన్వీనర్ దండు మోహన్, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహ పరిరక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ బండి అశోక్, మాల సంఘాల జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ పోనుగంటి లక్ష్మీ నారాయణ, కోకన్వీనర్లు వంగేటి రాజమౌళి, దండ్రే సదానందం, పోతుల కొమ్మాలు, దండ్రే శ్రీనివాస్, సదువాల సారంగపాణి, దార నర్సయ్య, శేషాద్రి నాగులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులు చేస్తామన్న మాట నీటి మూటేనా..?



**ప్రజాపక్షం/హనుమకొండ:** రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న మాట నీటి మూటేనా అని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి ప్రశ్నించారు. బుధవారం హనుమకొండ కుమార్ పెల్లిలో పొదుపు మహిళా సంఘ సమావేశము టి. లత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జ్యోతి హాజరై మాట్లాడుతూ పావులా వడ్డీ రుణాలు ఇప్పటికీ మంజూరు కాలేదని, అభయాస్త పథకం అటుకెక్కిందని, ఉపముఖ్యమంత్రి భట్టి మాట నీటి మూటగా మిగిలిపోయిందని ధ్వజమెత్తారు. డబ్బులు విడుదల చేస్తున్నట్టు చెక్కు పట్టుకుని మీడియా ముందు ఫోటోకు ఫోజులు కొట్టిన ప్రభుత్వం ఆచరణలో పావలా వడ్డీ రుణాలు మంజూరు చేయలేదని, వెంటనే మంజూరు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలని డిమాండ్ చేశారు. గత పాలకవర్గాలు అభయహస్తం పేరుతో మహిళల నుండి బ్యాంకుల్లో డబ్బు జమచేయించుకున్నారని, ఇప్పటికే అది ఎటు పోయిందో తెలియడం లేదని వాపోయారు. మహాలక్ష్మి పథకం పేరుతో ఉచిత బస్సు పెట్టాము ఊరేగండి అన్నట్టు ఉన్నది తప్ప మహిళలు ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి నిర్దిష్ట చర్యలు తీసుకోవడం లేదని నేదునూరి జ్యోతి తెలిపారు. విద్యార్థినిలకు స్కూటీలు మహిళ పెళ్లికి తులం బంగారం, వితంతు పెన్షన్లు రెండింతలు చేస్తానన్న మాట నిలబెట్టుకోవాలని, లేనిచో ప్రజల తిరుగుబాటు చూడవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె. అమల, కళ్యాణి, శ్రీదేవి, లావణ్య, రజని, స్వప్న, రాజేశ్వరి, సూరమ్మ, ఆసియా, పాహిమా తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతలోనూ విద్యుత్ ఇంజనీర్లు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే కాకుండా, సామాజిక బాధ్యతలోనూ విద్యుత్ ఉద్యోగులు ముందుంటారని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి కొనియాడారు. మంగళవారం హన్మకొండలోని నక్కలగుట్టలోని విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయ ముందు తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ వేసవి తాపంతో ఇబ్బంది పడే బాటసారుల దాహార్తిని తీర్చడానికి తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రతి ఏటా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సీఎండీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గృహాలకు వెలుగులు పంచడమే కాకుండా సామజిక బాధ్యతలో భాగంగా అందరి పేదలు, దివ్యాంగులు, అనాథల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వి. మోహన్ రావు,టి. మధుసూదన్, చీఫ్ ఇంజనీర్లు కె. తిరుమల్ రావు, రాజు చౌహాన్, వెంకట రమణ , పాల్గొన్నారు. అలాగే హన్మకొండ, వరంగల్ ఎస్.డిప్యూటీ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్ , హన్మకొండ జిల్లా కార్యదర్శి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించండి




**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రాధిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలనే దృఢ సంకల్పంతో ఏప్రిల్ 23 నుంచి ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవులను ప్రకటించినందున వచ్చే విద్యా సంవత్సరం జూన్ నుంచి జరిగే కార్యక్రమంలో భాగంగా ఈరోజు విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలే ముద్దు, ప్రైవేట్ పాఠశాలలు వద్దు, డబ్బులు ఎందుకు దండగా ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, మన ఊరు మనబడి,బడి మనదే బాధ్యత మనదే అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. వివిధ కుల సంఘ నాయకులు, విద్యా అభిమానులు, ఆలోచన చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని అర్హతలు ఉన్నా ఉపాధ్యాయులు సకల సౌకర్యాలు ఉన్నందున ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థుల యొక్క భవిష్యత్తు బాగుండాలనే సంకల్పంతో విద్యార్థులందరూ సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ప్రభుత్వ పాఠశాలలు ఉపయోగపడతాయని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు డి.కిరణ్ కుమార్,ఫెరోజ్,సీఆర్పీ కుమార్ పాద్య విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ధరిత్రిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మన భూమి మన జీవనానికి ఆధారం. గాలి, నీరు, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలన్నీ భూమి నుంచే లభిస్తాయని, అయితే మన నిర్లక్ష్య చర్యల వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని,వాతావరణ మార్పులు, కాలుష్యం, అడవుల నాశనం వంటి సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ఈ పరిస్థితుల్లో భూమిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రముఖ సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ధరిత్రి దినోత్సవం సందర్భంగా వారు చేస్తున్న కార్యక్రమాలు వివరిస్తూ ఆయన మాట్లాడారు, వివిధ స్వచ్ఛందలతో సంస్థలతో కలిసి రేపు ఉదయం అవగాహన కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాట్లాడారు.దరిద్ర దినోత్సవం మనకు ప్రకృతి విలువను గుర్తు చేసే ఒక ముఖ్యమైన రోజు అని, ఈ సందర్భంగా మనం కొన్ని మంచి అలవాట్లు అలవరచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పునర్వినియోగ సంచులను ఉపయోగించాలని, నీటిని వృథా చేయకుండా అవసరానికి మాత్రమే వినియోగించాలన్నారు. అడవులను సంరక్షించడం, నదులు, చెరువులను కాలుష్యం కాకుండా కాపాడడం కూడా మన బాధ్యతలో భాగమేనని,ప్రకృతి వనరులను బాధ్యతగా వినియోగించడం, పర్యావరణంపై అవగాహనను కుటుంబం మరియు సమాజంలో పెంపొందించడం చాలా అవసరం అన్నారు. దాన్ని కాపాడటం మనందరి కర్తవ్యమే కాదు మన బాధ్యత కూడా అని శ్రీనివాస్ గుర్తు చేశారు.

## ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** గిరిజన సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం 2026–27 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద 3, 5, 8వ తరగతి నందు ప్రవేశానికి దరఖాస్తులు జారీ చేయడం జరిగిందని కావున జిల్లాలోని గిరిజనుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అదికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం హన్మకొండలో 22వ తేదీ నుంచి 29 వ తేదీ లోగా దరఖాసు చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి డ్రా తీయబడునన్నారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/పర్వతగిరి :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని రావూర్, అన్నారం గ్రామాల్లో ఐకేపీ మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, రైతులు తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతును రాజుగా నిలబెట్టడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రతి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐకేపీ సభ్యులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలలో హెచ్‌పివి వ్యాక్సినేషన్

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** ఆత్మకూర్ మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాల యందు మంగళవారం హెచ్‌పివి వాక్సినేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి స్పందన మాట్లాడుతూ 14 సంవత్సరముల నిండిన భాలికలకు గర్భషాయ ముఖద్వారా కాన్సర్ రాకుండా వాక్సిన్ వేయడానికి పిల్లల తల్లిదండ్రుల అంగీకారంతో వాక్సినేషన్ వేయడం జరిగిందనీ అన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ వాసవి, అశ్విని ఏఎన్ఎం, ఆశాలు, టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 25న భద్రకాళి దేవస్థానంలో మున్నూరు కాపుల పూజలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** ఈ నెల 25న శనివారం ఉదయం 9 గంటలకు శ్రీ భద్రకాళి దేవస్థానం నందు భద్రకాళి దేవాలయం బ్రహ్మోత్సవాలు నిర్వహించబడుచున్నదని, అందులో భాగంగా మున్నూరు కాపులకు శనివారం చందనోత్సవం, గందోత్సవం నిర్వహించాలని చెప్పి దేవాలయం అర్చకులు తెలియజేశారని మున్నూరు కాపు సంఘం నాయకులు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కావున ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి మునురుకాపు గౌరవ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళా మణులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మన మున్నూరు కాపు సత్తా చాటాలని చెప్పి తెలియజేస్తున్నామని కోరారు. ఆహ్వానం పలికిన వారిలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య, కనుకుంట్ల రవికుమార్, పాటి శ్రీనివాస్, మందాటి మహేందర్, పెరుకారి శ్రీధర్, పూజారి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## నర్సిరెడ్డి సన్మానించిన, టిడిపి పార్టీ మండల నాయకులు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని నాగారం గ్రామానికి చెందిన, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వృకోదర్ రెడ్డి, మండల కేంద్రానికి చెందిన, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మోత్కుపల్లి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా, ప్రస్తుతం (టీటీడీ) బోర్డు మెంబర్ గా, హైదరాబాదులోని తెలుగుదేశం పార్టీ ట్రస్ట్ భవనంలో, నర్సిరెడ్డిని మర్యాదపూర్వ కలిసి, వారిని శాలలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, వృకోదర్ రెడ్డి మాట్లాడుతూ, నర్సిరెడ్డికి, జాతీయ స్థాయిలో పదవి బాధ్యతలను, ఇచ్చినందుకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, లింగాల గణపురం తెలుగు దేశం పార్టీ తరపున వారు కృతజ్ఞతలు తెలిపారు.